
చైతన్యనగర్ కాలనీలో కమ్యూనిటీ హాల్ పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి


ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి నామినేషన్ ఖర్చులకు విరాళం అందజేస్తున్న ఆర్యవైశ్యులు



ఫొటో ట్రేడ్ ఎక్స్‌పోలో ప్రదర్శిస్తున్న కెమెరాను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

# అభివృద్ధికి చిరునామా.. ఎల్బీనగర్

- ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి
- బీఎన్‌రెడ్డినగర్ డివిజన్‌లో రూ.9.21 కోట్లతో అభివృద్ధి పనులు ప్రారంభం

వనస్థలిపురం, అక్టోబర్ 7: ఎల్బీనగర్ నియోజకవర్గం అభివృద్ధే లక్ష్యంగా నిరంతరం పనిచేస్తూ రాష్ట్రంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దానని ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి తెలిపారు. బీఎన్‌రెడ్డినగర్ డివిజన్‌లోని పలు కాలనీల్లో రూ.9.21కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనులను కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డితో కలిసి శనివారం ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. శివారు కాలనీలను సంపూర్ణ అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు ఉన్నాయన్నారు. ప్రాధాన్యతా క్రమంలో పనులు చేపడుతూ వచ్చామన్నారు. ఇప్పుడు చేపట్టిన పనులతో డ్రైనేజీ సమస్య పూర్తిగా తొలగిపోతుందన్నారు. ప్రజలకిచ్చిన ప్రతీ హామీని నిలబెట్టుకున్నామన్నారు. భవిష్యత్తు తరాలను దృష్టిలో ఉంచుకుని మరో 50ఏండ్లకు సమస్యలు రాకుండా ప్రణాళికలతో అభివృద్ధి చేపడుతున్నామన్నారు. 5ఏండ్లలో నియోజకవర్గం రూపురేఖలు మారిపోయాయన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ డివిజన్ అధ్యక్షుడు కటికరెడ్డి అరవింద్‌రెడ్డి, బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు అనిల్‌చౌదరి, సామ బుచ్చిరెడ్డి, ముప్వ సతీశ్ చౌదరి, మనోజ్‌కుమార్, సత్యనారాయణరెడ్డి, చైతన్యనగర్ అధ్యక్షుడు జలంధర్ రెడ్డి, భవానీ ఎన్‌క్లేవ్ కాలనీ అధ్యక్షుడు ఎల్.నర్సిరెడ్డి, అంజయ్య, ఎల్లయ్య, రమేశ్, తిరుమలేశ్ తదితరులు పాల్గొన్నారు.

**PUBLIC NOTICE**

General Public are hereby informed that my client **SMT. MAROJU ANDALAMMA**, Wife of **LATE MAROJU RAMA CHANDRAIAH CHARY**, aged about 63 years, Occupation: Housewife, Residing at H.No.18-58, Kamala Nagar, Road No.4, Gaddiannaram, Saroornagar, Ranga Reddy District, 500060, Telangana State,is intending to purchasethe NEWLY CONSTRUCTED HOUSE ON PLOT NO.913WEST PART, IN SURVEY NO.94, 95, 96, 97 & 103, ADMEASURING AN AREA OF 150 SQUARE YARDS OR ITS EQUIVALENT TO 125.41 SQUARE METERS, HAVING PLINTH AREA OF 1458 SQUARE FEET (729 SQUARE FEET IN GROUND FLOOR AND 729 SQUARE FEET IN FIRST FLOOR) WITH R.C.C ROOF., SITUATED AT ALMASGUDA VILLAGE, BALAPUR REVENUE MANDAL, RANGA REDDY DISTRICT, UNDER BADANGPET MUNICIPAL CORPORATION AND BOUNDED BY NORTH: PLOT NO.884, SOUTH: 20'-0" WIDE ROAD,EAST: PLOT NO.913 EAST PART, WEST:PLOT NO.914from REKHA DEVI JAT, Wife of DOLARAM JAT, for a valuable sale consideration and the seller is agreed to sell the above mentioned schedule property to my client and executed the Agreement of sale, Dated On 8th day of October, 2023, Whereas open Plot Purchased by REKHA DEVI JAT, Wife of DOLARAM JATfrom Smt. M.S. Mythile, Wife of M.S.Vardha Rajan, represented by her Agreement of Sale cum General Power of Attorney holder Chippa Venkatesham, Son of Late Ch. Ramulu.

Any Person(s) having any right, title and interest in the schedule property and having any sort of objections shall contact the undersigned with all the relevant original documents of the objections, right, title and interest in the schedule property within **15** days of publication of this notice, else my client will proceed further and complete the sale transaction. No further objections will be entertained. Dated 08/10/2023

**KOTLA SUDHAKAR**
Advocate & Legal Advisor H.No.7-3-23, Mallikarjuna Nagar, Bairamalguda Village, Saroornagar, Hydeabad-500079. Mobile No.0-9390626508.

**PUBLIC NOTICE**

General Public are hereby informed that my client**SMT. MAROJU ANDALAMMA**, Wife of **LATE MAROJU RAMA CHANDRAIAH CHARY**, aged about 63 years, Occupation: Housewife, Residing at H.No.18-58, Kamala Nagar, Road No.4, Gaddiannaram, Saroornagar, Ranga Reddy District, 500060, Telangana State,is intending to purchasethe NEWLY CONSTRUCTED HOUSE ON PLOT NO.914 EAST PART, IN SURVEY NO.94, 95, 96, 97 & 103, ADMEASURING AN AREA OF 150 SQUARE YARDS OR ITS EQUIVALENT TO 125.41 SQUARE METERS, HAVING PLINTH AREA OF 1458 SQUARE FEET (729 SQUARE FEET IN GROUND FLOOR AND 729 SQUARE FEET IN FIRST FLOOR) WITH R.C.C ROOF., SITUATED AT ALMASGUDA VILLAGE, BALAPUR REVENUE MANDAL, RANGA REDDY DISTRICT, UNDER BADANGPET MUNICIPAL CORPO- RATION AND BOUNDED BY NORTH: PLOT NO.883, SOUTH: 20'-0" WIDE ROAD,EAST:PLOT NO.913, WEST: PLOT NO.914 WEST PARTfrom DOLARAM JAT, Son of SHIVA RAM JAT, for a valuable sale consideration and the seller is agreed to sell the above mentioned schedule property to my client and executed the Agreement of sale, Dated On 8th day of October, 2023, Whereas open Plot Purchased by DOLARAM JAT, Son of SHIVA RAM JATfrom Smt. P.S.Laxmi, Wife of Venugopal, represented by her Agreement of Sale cum General Power of Attorney holder Chippa Venkatesham, Son of Late Ch. Ramulu,

Any Person(s) having any right, title and interest in the schedule property and having any sort of objections shall contact the undersigned with all the relevant original documents of the objections, right, title and interest in the schedule property within **15** days of publication of this notice, else my client will proceed further and complete the sale transaction. No further objections will be entertained. Dated 08/10/2023

**KOTLA SUDHAKAR**
Advocate & Legal Advisor H.No.7-3-23, Mallikarjuna Nagar, Bairamalguda Village, Saroornagar, Hydeabad-500079. Mobile No.0-9390626508

## రూ.3వేల కోట్లతో ఎల్బీనగర్‌లో అభివృద్ధి చేశా..

- ఆశీర్వదించి మరోసారి అసెంబ్లీకి పంపండి : ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

హయత్‌నగర్, అక్టోబర్ 7: ఎల్బీనగర్ నియోజకవర్గంలో దాదాపు రూ.3వేల కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామని, తనను ఆశీర్వదించి మరోసారి అసెంబ్లీకి పంపాలని ఎంఆర్‌డీసీఎల్ చైర్మన్, ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం హయత్‌నగర్‌లోని ఎస్‌వీఎస్ ఫంక్షన్ హాల్‌లో మన్సురాబాద్ డివిజన్ ఈస్ట్ కాలనీల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి హాజరై మాట్లాడుతూ.. రాష్ట్రంలోనే అతిపెద్ద నియోజకవర్గంగా ఎల్బీనగర్ ఏర్పడిందన్నారు. మన నియోజకవర్గంలోనే 974 కాలనీలు ఉన్నాయని, 365 రోజులు అన్ని కాలనీలకు తాను అందుబాటులో ఉంటూ సేవలందించానని తెలిపారు. కాలనీల్లో భూగర్భ డ్రైనేజీలు నిర్మించామని, కొత్తగా రూ.4కోట్లతో ట్రంక్ లైన్లు ఏర్పాటు చేశామని వివరించారు. 45 రోజుల్లో అన్ని కాలనీల్లో డ్రైనేజీలు, మంచినీటి సమస్యతో పాటు వర్షంనీరు ఎక్కడా కూడా నిలువకుండా చర్యలు చేపట్టామని తెలిపారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించి మరోసారి నన్ను అసెంబ్లీకి పంపాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మన్సురాబాద్ డివిజన్ అధ్యక్షుడు జక్కిడి మల్లారెడ్డి, ఎల్బీనగర్ నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు రంగేశ్వరి, డివిజన్ మహిళా అధ్యక్షురాలు కొసనం ధనలక్ష్మి వెంకట్‌రెడ్డి, నాయకులు జక్కిడి రఘువీర్‌రెడ్డి, నరహరి శెట్టి, సుమంత్, ఆనంద్ యాదవ్, రామాచారి, రాంకోటి, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఫొటో, వీడియోగ్రాఫర్ల సంక్షేమానికి కృషి..

మన్సూరాబాద్, అక్టోబర్ 7: ఎల్బీనగర్, మన్సూరాబాద్‌లోని కేబీఆర్ కన్వెన్షన్ హాల్లో తెలంగాణ ఫొటో, వీడియో గ్రాఫర్ల సంక్షేమ సంఘం, ఫొటో టెక్ సంయుక్త ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఫొటో ట్రేడ్ ఎక్స్‌పో కార్యక్రమానికి శనివారం ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి హాజరై ఎగ్జిబిషన్‌ను పరిశీలించారు. ఫొటో ట్రేడ్ ఎక్స్‌పోను పురస్కరించుకుని స్టాళ్లలో ఏర్పాటు చేసిన వివిధ రకాల కెమెరాలు, వీడియో కెమెరాలు, ఆల్బమ్స్‌ను తిలకించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ ఫొటో, వీడియో గ్రాఫర్ల సంక్షేమానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఫొటో ట్రేడ్ ఎక్స్‌పోలో ప్రదర్శిస్తున్న అత్యాధునిక ఫొటో, వీడియో కెమెరాలు మధ్య తరగతి ప్రజలకు అందుబాటులో ఉండే ధరలతో విక్రయిస్తుండటం ఎంతో అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ సెన్సార్ బోర్డు సభ్యుడు ఎం.ఉపేందర్ గుప్తా, మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్‌రెడ్డి, తెలంగాణ ఫొటో, వీడియో గ్రాఫర్ల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎన్‌కే హుస్సేన్, వ్యవస్థాపక అధ్యక్షుడు సుంకిరెడ్డి వెంకట్‌రెడ్డి, ప్రధానకార్యదర్శి రాపర్తి శ్రీనివాస్‌గౌడ్, ఫొటోటెక్ అధినేత జి.అభిమన్యురెడ్డి, కోశాధికారి ఎం.శైలేందర్, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు జయమాధురి, కార్యదర్శి తులసి, కోశాధికారి విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు మద్దతుగా ఇంటింటా ప్రచారం

మన్సూరాబాద్, అక్టోబర్ 7: అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తూ ఎల్బీనగర్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దిన ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డిని రాబోయే ఎన్నికల్లో అఖండ మెజార్టీతో గెలిపించడమే లక్ష్యంగా బీఆర్‌ఎస్ ఎస్సీ సెల్ విభాగం పనిచేస్తుందని బీఆర్‌ఎస్ నాగోల్ డివిజన్ అధ్యక్షుడు తూర్పాటి చిరంజీవి తెలిపారు. బీఆర్‌ఎస్ ఎస్సీ సెల్ ఎల్బీనగర్ విభాగం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే, ఎల్బీనగర్ బీఆర్‌ఎస్ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డికి మద్దతుగా శనివారం ఎల్బీనగర్‌లోని బీఆర్ అంబేద్కర్, బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహాల వద్ద నుంచి 11 డివిజన్లలో నిర్వహించనున్న ప్రచారభేరి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. మొదటి రోజు నాగోల్ గ్రామం, నువ్వులబండ, జైపురికాలనీల్లో ఇంటింటా తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆడాల రమేశ్, జోగు రాములు, బాలసుందరం, రుద్రాల స్వామి, గంగాశివశంకర్, ఏర్పుల గాలయ్య, స్కైలాబ్, మల్లెపాక యాదగిరి, కొంగర మహేశ్, మీసయ్య, ప్రమీల, శోభ, రాచమల్ల శ్రీనివాస్, సుధారాణి, విజయలక్ష్మి, ఏర్పుల యాదయ్య, ఈ.రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ నాగోల్ డివిజన్ అధ్యక్షుడు తూర్పాటి చిరంజీవి


ప్రభుత్వం అందజేసిన బతుకమ్మ చీరలను నాగోల్ డివిజన్‌లో మహిళలకు పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ చింతల అరుణ. చిత్రంలో డీపీఓ బలరాం, ఏఈ చంద్రశేఖర్‌రెడ్డి, నాయకులు చింతల సురేందర్‌యాదవ్, మురళీకృష్ణ, కోటయ్యయాదవ్, యాదగిరి, శివకుమార్‌యాదవ్, గురవయ్య, అశోక్ పాల్గొన్నారు.
– మన్సూరాబాద్, అక్టోబర్ 7



రైస్ ఏటీఎం కేంద్రం ద్వారా శనివారం పేదలకు నిత్యావసర సరుకులు, వంట సామగ్రిని పంపిణీ చేస్తున్న సామాజిక కార్యకర్త దోసపాటి రాము. పేదలకు రైస్ ఏటీఎం అండగా నిలుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వలంటీర్లు రాఘవేంద్ర, కరణ్, రాకేశ్ తదితరులు పాల్గొన్నారు.
– మన్సూరాబాద్, అక్టోబర్ 7

## మాదక ద్రవ్యాలు కొనుగోలు చేసినా విక్రయించినా కఠిన చర్యలు

– ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్ టి.లక్ష్మణ్‌గౌడ్

హయత్‌నగర్, అక్టోబర్ 7: హయత్‌నగర్ ఎక్సైజ్ శాఖ పోలీస్ స్టేషన్ పరిధిలో మాదక ద్రవ్యాలు కొనుగోలు చేసినా, విక్రయించినా చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని ఇన్‌స్పెక్టర్ టి.లక్ష్మణ్ గౌడ్ హెచ్చరించారు. శనివారం హయత్‌నగర్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో గత కేసుల్లో పట్టుబడిన 45.6 కిలోల గంజాయిని డిప్యూటీ కమిషనర్ డేవిడ్ రవికాంత్ ఆధ్వర్యంలోని డ్రగ్ డిస్పోసల్ కమిటీ ఉత్తర్వుల మేరకు హైదరాబాద్ వేస్ట్ మేనజ్‌మెంట్ ప్రాజెక్టు దుండిగల్ నందు ఎక్సైజ్ సూపరింటెండెంట్, ఏఈఎస్, హయత్‌నగర్ ఎస్‌హెచ్‌ఓ సమక్షంలో ధ్వంసం చేసినట్లు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గంజాయి తరలిస్తున్నా, కొనుగోలు అమ్మకాలు జరుపుతున్న అనుమానితుల పట్ల జాగ్రత్తతో ఉండాలని సూచించారు. అట్టి సమాచారాన్ని వెంటనే సంబంధిత ఎక్సైజ్ అధికారులకు అందజేయాలని కోరారు.

**IN THE COURT OF THE HON'BLE I ADDL JUNIOR CIVIL JUDGE CUM 1 METROPOLITAN MAGISTRATE, RANGA REDDY DISTRICT AT L.B NAGAR**

**O.S No.1107 OF 2022**

Between:
Smt. K.Damayanthi ...Plaintiff
AND
Sri.A.V. Nagendra Prasad and others ....Defendants

To
1. Sri.A.V. Nagendra Prasad, S/o. A.V. Narsimham, Aged about 62 years, Occ: Engineer, R/o. H.No.6-68, Durga Bhavani Nagar, Vyshali Nagar Post, Hyderabad-500079
2. Marri Penta Reddy, S/o. M.Ramireddy, Aged about 90 years, Occ: not known, R/o. Nadergul Village, Saroornagar Mandal, Hyderabad-500079
3. Y. Satyanrayana Reddy, S/o. Raji reddy, Aged about 70 years, Occ: not known, R/o. Nadergul Village, Saroornagar Mandal, Hyderabad-500079 ...Defendants

It is to bring to the notice to you of addressee no.1-3 and defendants no. 1-3 of the above Original Suit the plaintiff was filed the suit vide OS No.1107/2022 on the file of I Addl Junior Civil Judge cum I Metropolitan Magistrate, RR District at LB Nagar for Cancel the Sale deed bearing document No.1697 of 2002, Dated: 13/03/2002, Registered in the office of the Sub-Registrar, Champapet against you, The Hon'ble court was directed the Plaintiff to serve the notice upon you, if you having any objections or claims over the said issue may appear before the above said court on 20.10.2023 at 10:30 AM either in person or through an Advocate, otherwise the matter will be decided as per law.

(BY ORDER OF THE COURT)
K.SUDHAKAR M.B.A. L.L.B.
P.RAVINDER B.A.LLB, Advocates
H.No. 11-14-394/60, Siri Nagar, L.B. Nagar, Hyderabad-6, Mobile: 9390626508